

GHMC hmda TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 3-02-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# ప్రచారంపై పార్టీలు ఫోకస్

## మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు

## జోరందుకున్న ఇంటింటి ప్రచారాలు

## రెబలుకు బుజ్జగింపులు

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారిస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో అభ్యర్థుల కుటుంబ సభ్యులు కాలనీల్లో తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వార్డుల అభివృద్ధి దృష్ట్యా ఈ ఎన్నికల్లో తమని ఆశీర్వదించాలని కోరుతున్నారు. మరోపక్క సోషల్ మీడియా మాధ్యమాల్లో సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యం గా తమ మద్దతు దారులతో కలిసి వ్యూహా లకు పదును పెడుతున్నారు. అన్ని వార్డుల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ,ఇతర పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.

2లో

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి



## ఉపాధికి ఉరేసిన మోడీ ప్రభుత్వం

- చట్టంలో ఉన్న హక్కులు పోయి కేంద్రం దయాదక్షిణాలపై ఆధారపడవలసి వచ్చే
- ఇప్పటికైనా నూతన చట్టాన్ని రద్దుచేసి పాత నరేగా చట్టాన్ని కొనసాగించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

3లో



4లో

## వివాహేతర సంబంధం... దారుణం...

## ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రజా సమస్యలపై వెంటనే స్పం దించి, పరిష్కరించేలా కృషి చేయాలి
- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజా ఫిర్యా దుల స్వీకరణ
- జిల్లా నలుమూలల నుండి వ చ్చిన 34 మంది ఫిర్యాదుదారు లు
- నేరుగా జిల్లా ఎస్పీకి సమస్య లు తెలియజేసిన ఫిర్యాదు దారులు
- ఫోన్ ద్వారా సంబంధిత అధికా రులను సమస్యల పరిష్కారా నికి ఆదేశాలు జారి

2లో

# ప్రచారంపై పార్టీల ఫోకస్

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రం మున్సిపాలిటీ ఉండడం 33 వార్డులకు 385 నామినేషన్లు దాఖలు అయ్యాయి అమరచింత మున్సిపల్ కి 10 వార్డు లు ఉండగా 97. ఆత్మకూర్ మున్సిపల్ కు 10 వార్డు లు ఉండగా103.కొత్తకోట మున్సిపల్ కు 15 వార్డు లు ఉండగా 123. పెబ్బేరు మున్సిపల్ కు 12 వార్డ్ లు ఉండగా104. వనపర్తి జిల్లాలో 5 మున్సిపాలిటీలకు మొత్తంలో 812 నామినేషన్లు రావడంతో తీవ్ర పోటీ నెలకొనడంతో ప్రధాన పార్టీలకు మున్సిపల్ ఎన్నికలు సవాల్ గా మారాయి.

**వార్డుల్లో ఎన్నికల కోలాహలం**

వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీకి అభ్య ర్థుల నామినేషన్ దాఖలు ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థుల ప్రచారాలతో ఎన్ని కల కోలాహలం నెలకొన్నది. మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు కలిసి రావడంతో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి మధ్య ప్రధాన పోటీ ఉండడంతో ఎన్నికలు రసవత్త రంగా మారాయి. వనపర్తి,పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు ఖరారు కాగా, కొత్తకోట,ఆత్మకూరు బీసీ మహిళా కు అమరచింత మున్సిపల్ చైర్మన్ కు జనరల్ కు రిజర్వ్ కావడంతో ఆయా సామాజిక వర్గాల వారు కౌన్సిలర్లుగా బరిలో నిలిచారు. రిజర్వేషన్లు అనుకూలించిన అభ్యర్థులు తొలుత కౌన్సి లర్లుగా గెలవడం ద్వారా పార్టీ ఆశీస్సులతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు పొందేందుకు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరుగుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

**విజయమే లక్ష్యంగా**

మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠాలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీల అధినేతలు జిల్లా నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే పలు పార్టీల జిల్లా ఇన్చార్జ్లు జిల్లా కేంద్రంలో మకాం వేసి అభ్యర్థులను సమన్వయం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కాగా,అధికార కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ తలనొప్పిగా మారింది. ప్రధాన పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రక టించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడు శివసేన రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రచారం నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపుతున్నారు. కొత్తకోట మున్సిపాలిటీలో బీఆర్ఎస్







పార్టీ తరపున ఇంచార్జి గా ఉన్న రంగినేని అభిలాష్ రావు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీల వారీగా అభ్యర్థులు ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డుతూ అన్ని వర్గాలని కలుస్తూ టికెట్ ఆశించి భంగపడ్డ ఆశావహులను కలుస్తూ వీలైన హామీలు ఇస్తూ కుల సంఘాల పెద్దలను కలిసి ఆశీర్వదించాలని తమ గెలుపుకు సహకరించి అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని అభ్యర్థులు ఓటర్లను వేడుకుంటున్నారు.

**తుది జాబితా**

మున్సిపల్ నామినేషన్లలో వనపర్తి మున్సిపాలిటీలో అత్యధికంగా పోటాపోటీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.

మొదటిరోజు మందకోడిగా దాఖలైన నామినేషన్లు చివరి రోజు అధికంగా దాఖలయ్యాయి.కాంగ్రెస్ పార్టీతో పాటు బిఆర్ఎస్. బిజెపి స్వతంత్ర అభ్యర్థులు సైతం పోటీపడ్డారు. ఇప్పటికే నామినేషన్ల పరిశీలన పూర్తి కావడంతో మంగళవారం రోజు నామినేషన్లు ఉపసంహరణకు గడువు ఉండగా అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడనుంది.

# ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



**ఆదిలాబాద్ క్రైమ్ మిర్రర్** ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యతను కేటాయించి సమస్యలపై వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ సంబంధిత పోలీస్ అధి కారులను ఆదేశించారు. సో మవారం పోలీసు ముఖ్య కా ర్యాలయం లో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ సమక్షం లో ప్రజా ఫిర్యాదుల రోజు ని ర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివ చ్చి తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీకి విన్న వించుకున్నా రు. ప్రజా సమస్యలను విన్న జి ల్లా ఎస్పీ వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి, వెంట నే పరిష్కరించాలని సూచించా రు. ప్రజా సమస్యలను నిర్ల క్ష్యం చేయవద్దని, త్వరితగతిని పరిష్కరించినప్పుడు పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం మరింత పెంపొందించ బడు తుందని తెలిపారు. సోమ వారం 34 ఫిర్యాదులను స్వీక రించి వెంటనే వాటిని పరిష్క రించాలని ఆదేశించారు. వ చ్చిన ఫిర్యాదులలో భార్య భర్త ల సమస్యలు, కుటుంబ తగా దాలు, భూ సమస్యలు, కొన్ని లింగ్ లు ఉన్నాయి. జిల్లా వ్యా ప్తంగా ఎలాంటి ఆసాంఘిక కా ర్యకలాపాలపై సమాచారం ఉ న్నా, సమస్యలు ఉన్నా 8712 659973 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందజే యవచ్చని, సమాచారం అం దించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచ బడతాయని తె లిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల వి భాగం అధికారిని జైస్వాల్ కవి త, సిబ్బంది వామన్, తదితరు లు పాల్గొన్నారు.



# సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా సుర్వి మల్లేష్ గౌడ్

**చౌటుప్పల్,ఫిబ్రవరి 02, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని సర్పంచులు సోమవారం జరిపిన సమావేశంలో అంకిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ని చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా కాకి శ్రీలత,బేకుల మంజుల, ప్రధాన కార్యదర్శి గా తంగెళ్ల వెంకటేశం , కోశాధికారిగా కైరం కొండ స్వప్న , సహాయ కార్యదర్శులుగా అన్నాలపు నరేష్ , గుండబోయిన శిరీష లను చౌటుప్పల్ మండలం సర్పంచుల ఫోరం మండల కమిటీని సర్పంచుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తాలో కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనంపల్లి జైపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులతో కలిసి ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని గత పది సంవత్సరాలుగా ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని 106 సంవత్సరాలుగా భారతదేశంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు మరణ శాపంగా విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలోని మహిళలు ఉదయం విధులు నిర్వహించిన సందర్భంలోనే మహిళలపైన అఘాయిత్యాలు జరుగుతున్న ఈ పరిస్థితుల్లో మూడు పూటలు పని చేయాలని చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. కార్మికులకు వారాంతపు సెలవులను రద్దు చేసి నెలకు 30 రోజులు పని చేస్తేనే బోనస్‌కు అర్హులని చెప్పడం అంటే కార్మికుల సెలవులను కాలరాయడమే అని అన్నారు. ఈ కోడ్లు కార్మికుల వ్యతిరేక చర్య అని అన్నారు.ప నరేంద్రమోడీ ప్రభుత్వం భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు పార్లమెంటులో జీవో విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందన్నారు. కార్మికుల పక్షాన మేలు చేయాలని అనుకుంటే వారి వేతనాలు పెంచి పని భద్రత కల్పించి యూనియన్ పెట్టుకునే హక్కులను కల్పిస్తూ ఈఎస్ఐ, ఈపిఎఫ్‌లాంటి సౌకర్యాలను కల్పించే పద్ధతిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.మద్దిలేటి, మండల అధ్యక్షులు ఏ.రాజు, ఈ.సాయిలు, శ్రీను, సంతోష్, శంకరమ్మ, పద్మమ్మ, అనిత, లక్ష్మి, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికి ఊరేసిన మోడీ ప్రభుత్వం

- చట్టంలో ఉన్న హక్కులు పోయి కేంద్రం దయాదక్షిణాలపై ఆధారపడవలసి వచ్చే
- ఇప్పటికైనా నూతన చట్టాన్ని రద్దుచేసి పాత నరేగా చట్టాన్ని కొనసాగించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**భువనగిరి, ఫిబ్రవరి 02(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల, గ్రామీణ ధనిక వర్గాల ప్రయోజనాల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఊరేసి, ప్రజల హక్కుగా ఉన్న పనిని వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా విబి-జి రామ్ జి చట్టాన్ని తెచ్చారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పాత నరేగా చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేసినారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ఉపాధి హామీ కార్మికులతో కలిసి " నిరసన" కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ భారతంలో కుల, మత, లింగ బేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు వారి జీవన హక్కులను బలోపేతం చేయడానికి వామపక్ష పార్టీల ఒత్తిడి మేరకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా కోట్లాదిమంది కూలీలకు స్వ గ్రామంలోని ఉపాధి లభించిందని ఆకలి బాధలు, వలసలు తగ్గాయని ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందని, మహిళల ఆర్థిక గౌరవాన్ని బలోపేతం చేసిందని అన్నారు. 2008లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం వచ్చినప్పటికీ దాని ప్రభావం గ్రామీణ భారతంపై పెద్దగా పడలేదని కరువుల్లోనూ, కరోనా సమయంలోను గ్రామీణ ప్రజలను ఉపాధి హామీ చట్టము ఆదుకుందని తెలిపారు. అలాంటి చట్టానికి మోడీ సర్కారు 10 ఏళ్లుగా తూట్లుబొడుస్తూ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలో భాగంగా జి రామ్ జి చట్టాన్ని తెచ్చారని అన్నారు. 40



శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని నిబంధన మోడీ సర్కార్ తీసుకొచ్చిందని, 40 శాతం రాష్ట్రాలు ఖర్చు పెడితేనే 60% నిధులు కేంద్రం బరిస్తుందని మెలిక పెట్టానని విమర్శించారు. 125 రోజులకు ఉపాధి పనిని పెంచామని చెప్తున్న మోడీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలంటే బడ్జెట్లో రూ.3 లక్షల కోట్లు కేటాయించవలసి ఉండగా కేవలం రూ. 95 వేల కోట్లకే పరిమితం చేసిందని విమర్శించారు. వీరు కేటాయించిన నిధులు పాత అప్పులకు కూడా సరిపోవని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం నూతన విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను కొనసాగించాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్, మండల నాయకులు ఏదునూరు వెంకటేష్ తో పాటు గ్రామానికి సంబంధించిన కడారి కృష్ణ , మైలారం శివ, ఎండి. రఫీక్, తూముకుంట వెంకటేష్, పన్నాల నరేందర్ రెడ్డి, బొల్లెపల్లి రమ్య, బొల్లెపల్లి సోనీ, బొల్లెపల్లి కల్పన, బొల్లెపల్లి అనిత, జనగాం సుమలత, ఏదునూరి సోనీ, మావురం భారతమ్మ, గోసన విజయ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై దిశా నిర్దేశం

- వీడియో కాన్ఫరెన్స్ లోరాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానములో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియో ల మున్సిపాలిటీ ఎంపిక కొరకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.పరోక్ష విధానం ద్వారా చేసే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చుకొని ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ లు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని





తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఆర్డీఒ పి.డి. ఉమాదేవి, సి.పి. ఒ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ సమావేశానికి హాజరైన గోపి రజక

- తెలంగాణ నుంచి ఏకైక సంఘంగా టీఆర్ఆర్ఎస్ కు ఆహ్వానం

**హైటెక్ సిటీ, ఫిబ్రవరి 02(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి చేస్తోన్న రాజీలేని పోరాటాలకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే లక్ష్యంతో టీఆర్ఆర్ఎస్ నిర్వహిస్తున్న ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను గుర్తించి నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం, హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుండి గౌరవపూర్వక ఆహ్వానం అందింది ఈ ఆహ్వానం మేరకు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆర్ఎస్ఎస్ ప్రతిష్టాత్మక సమావేశానికి హెచ్ఐసిసి నోవాటెల్ హోటల్ , హైటెక్ సిటీ హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద కేవలం టీఆర్ఆర్ఎస్ సంఘానికి మాత్రమే ఈ ఆహ్వానం దక్కడం గమనార్హం.ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ముఖ్యఅతిథిగా పాల్గొని హిందుత్వం, సామాజిక అసమానతలు, రిజర్వేషన్ల అంశాలపై లోతైన విశ్లేషణ చేశారు. సంఘ్ 100 ఏళ్ల ప్రయాణంలో స్వయం సేవకులు దేశానికి అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ వేదిక ద్వారా గోపి రజక మెమోరండం ద్వారా తమ సంఘం చేస్తున్న సామాజిక పోరాటాలను వివరించారు . టీఆర్ఆర్ఎస్ ను గౌరవించి ఆహ్వానించినందుకు ఆర్ఎస్ఎస్ కేంద్ర, రాష్ట్ర విభాగ్ ప్రముఖ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రజక సామాజిక వర్గ అభ్యున్నతి కోసం విద్యా, ఉద్యోగ రంగాల్లో రావాల్సిన మార్పులపై ఈ సమావేశం ఒక కీలక వేదికగా నిలిచింది.

## తిర్మలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా బాలామృతం పంపిణీ & అన్నప్రాసన...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల పరిధిలోని తిర్మలాపూర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం మరియు పోషణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో బాలామృతం పంపిణీ మరియు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.

## ఆశీర్వదించండి.. వార్డు అభివృద్ధికి కృషి చేస్తా!

- బీఎస్పీ 11వ వార్డు అభ్యర్థి ఎర్రం యాదమ్మ



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మున్సిపల్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే విద్యానగర్ లో ఉన్న 11 వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బి ఎస్ పి 11వ వార్డు అభ్యర్థి ఎర్రం యాదమ్మ తెలిపారు. గత పాలకులు వార్డు అభివృద్ధికి ఎలాంటి పనులు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గెలిపిస్తే వార్డులో నెలకొన్న మురుగు కాలువలు వీధి దీపాలు సిసి రోడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు.

# వివాహేతర సంబంధం.. దారుణం..

**తల్లీబిడ్డలను సజీవ దహనం చేసిన కిరాతకురాలు**

**వివరాలు వెల్లడించిన నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు..**

**నాంపల్లి(క్రైమ్ మిర్రర్):-** నాంపల్లి మండలం, కేతపల్లి గ్రామంలో జనవరి 31న జరిగిన దారుణ హత్య ఉదంతం విషాదాంతమైంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందన్న కోపంతో ఓ మహిళ, మరో మహిళతో పాటు ఆమె పసికందును కూడా, పెట్రోల్ పోసి నిప్పంటించి, చంపిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ కేసులో ప్రధాన నిందితురాలు మీసాల సుజాత, సోమవారం పోలీసుల ఎదుట లొంగిపోయింది.

### అసలేం జరిగింది..!?

పోలీసుల ఇంటరాగేషన్‌లో వెల్లడైన వివరాల ప్రకారం.. నిందితురాలు సుజాతకు అదే గ్రామానికి చెందిన నగేష్ యాదవ్ తో, గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం నగేష్ భార్య మమతకు తెలియడంతో, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగాయి. పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా, నగేష్ తన తప్పు తెలుసుకుని సుజాతను దూరం పెట్టాడు. భార్యాపిల్లలతో కలిసి సంతోషంగా ఉంటున్న నగేష్, సుజాత ఫోన్ కాల్స్ కూడా ఎత్తడం మానేశాడు. -- పక్కా ప్లాన్‌తో ఘాతుకంనగేష్ తనను దూరం పెట్టడానికి మమతయే కారణమని భావించిన సుజాత, ఆమెను వదిలించుకుంటేనే నగేష్ తనకు దక్కుతాడని పథకం వేసింది. ఈ క్రమంలో జనవరి 31న ఒక బాటిల్‌లో పెట్రోల్ కొనుగోలు చేసింది. కేవలం పెట్రోల్‌తో పని కాకపోతే ఎలా అనే అనుమానంతో, ఒక సంచిలో కత్తి,



కారంపొడిని కూడా వెంట తీసుకెళ్లింది. మమత ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో, సుజాత ఒక్కసారిగా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పు అంటించింది.

### చిన్నారిని కూడా వదలని వైనం

ఈ ఘోర సంఘటనలో మమతతో పాటు, ఆమె చంకలో ఉన్న చిన్న కుమారుడు అద్విక్ నందన్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. మమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, కుటుంబ సభ్యులు బాలుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతి చెందాడు. కేవలం తన స్వార్థం కోసం పసి ప్రాణాన్ని కూడా బలితీసుకున్న, సుజాత తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

### నేరాన్ని అంగీకరించిన సుజాత

కేవలం నగేష్‌ను తన వశం చేసుకోవాలనే ఉద్దేశంతోనే, ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు విచారణలో తేలింది. నిందితురాలిని కోర్టులో హాజరుపరిచి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నామని, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు వెల్లడించారు.

# గుర్రంపోడు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ పంజా..

**లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్ఐ!**



**గుర్రంపోడు(క్రైమ్ మిర్రర్):-** నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో, సోమవారం సంచలనం చోటుచేసుకుంది. అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 20వేలు లంచం తీసుకుంటూ చిక్కిన మహమ్మద్ హకీమ్ ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఒక భూమికి సంబంధించిన పని నిమిత్తం, గుర్రంపోడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ హకీమ్, బాధితుడి నుండి 20వేల రూపాయలను లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, పథకం ప్రకారం దాడి చేసిన అధికారులు, నగదు తీసుకుంటుండగా హకీమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. దాడి అనంతరం ఏసీబీ బృందం, తహసీల్దార్ కార్యాలయంలోని కీలక రికార్డులను పరిశీలించింది. కార్యాలయ ద్వారాలను మూసివేసి, ఎవరిని కూడా లోపలికి అనుమతించలేదు.



కేవలం ఆర్ఐ మాత్రమేనా, లేక ఇతర ఉన్నతాధికారుల ప్రమేయం కూడా ఉందా, అనే కోణంలో విచారణ జరుగుతోంది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసారు. భారీగా చేరుకున్న ప్రజలు ఏసీబీ సోదాల వార్త తెలియడంతో, కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులు, స్థానిక ప్రజలు భారీగా గుమిగూడారు. రెవెన్యూ కార్యాలయంలో అవినీతిపై ప్రజలు చర్చించుకుంటున్నారు. సోదాలు ముగిసిన తర్వాత అధికారులు, పూర్తి వివరాలతో కూడిన ప్రెస్ నోట్ విడుదల చేయనున్నారని సమాచారం. ఏసీబీ అధికారులు ప్రస్తుతం హకీమ్ చేతుల నుండి, రంగు పూసిన నోట్లను స్వాధీనం చేసుకుని, రసాయన పరీక్షలు నిర్వహించారు. పూర్తి నివేదిక అందాల్సి ఉంది.

# మండల పరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచుల పరిచయ కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున నూతన సర్పంచులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిచయ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులను ఉద్దేశించి ఎంపిడిఓ జార్పుల రాములు నాయక్ మాట్లాడారు. అనంతరం నూతన సర్పంచులకు వారి విధులకు సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచులు వారివారి గ్రామాల్లో కావాల్సిన పనుల గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నారాగోని శ్యామ్ కుమార్ గౌడ్, మండల పరిషత్ సూపరింటెండెంట్ వెల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి,ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది,మండల పరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచులు పాల్గొని వారివారి గ్రామాల గురించి మాట్లాడారు.



# దంతూరి అంజమ్మకు ఘన నివాళి

**రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్,ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**

**అంజమ్మ మరణం కుటుంబానికి తీరనిలోటు**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్యతల్లి దంతూరి అంజమ్మ దశదినకర్మకు హాజరై రామన్నపేట బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్,ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అంజమ్మ మృతి కుటుంబానికి తీరని లోటుని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, ఏజీపీ సుక్కశవణ్ కుమార్, కెమెరామదాసు,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య,పాల్వంచ జగతయ్య కొండూరు బాలరాజు కూనూరు శ్రీనివాస్ అంజమ్మ కుమారులు దంతూరి సత్తయ్య,దంతూరి రాములు,దంతూరి లక్ష్మయ్య,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా వనపర్తి పట్టణంలోని 13, 14, 17 వార్డులలో మార్నింగ్ వాకింగ్ చేసి ప్రచారం నిర్వహించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా వార్డుల్లోకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, తిలకం దిద్దుతూ, మంగళ హారతులు ఇస్తూ, డప్పు వాయిద్యాల మధ్యన, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటిఇంటికి ప్రచారం సాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. వనపర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నిరుపేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 6 గారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని దగ్గర చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వివరించారు. హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండమెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఆయా వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీడీఓ రాములు నాయక్ ని సన్మానించిన మొర్రిపాల సర్పంచ్ ఆంబోజు ధనమ్మ

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఫిబ్రవరి 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొర్రిపాల గ్రామ సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్య ఎంపీడీఓ జె రాములు నాయక్ ని వారి కార్యాలయంలో సోమవారం రోజున శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నాగుల రాఘవేందర్,ఆత్మకూరు (ఎం)గ్రామ సెక్రటరీ ఆంబోజు శేఖర్ మరియు ఆంబోజు శంకరయ్య పాల్గొనడం జరిగింది.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** బిజెపి కేంద్ర ప్రభుత్వంఅనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12 న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక,కర్షకులతో పాటు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెనువిజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు పిలుపునిచ్చారు.సోమవారం సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రాజయ్య స్వామిలుమాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు మరొకవైపు వామపక్ష పోరాటాల ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ మాత్మ గాంధీ పేరునుతొలగించడమే కాకుండా కార్పొరేటు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాన్ని వి బి జీ రాంజీ అనే పేరును తీసుకువచ్చిందని వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ దుర్మార్గమైన పాలన కొనసాగిస్తుందని, దీనికి వ్యతిరేకంగా12 వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో కార్మికులతో పాటు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెనువిజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కల్హూరి రామచందర్,దుబ్బ లింగం,కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి

- కొత్తగా తెచ్చిన విబి జీ రామ్ జీ బిల్లునుఉపసంహరించుకోవాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** వామపక్ష పార్టీల,వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 సంవత్సరంలో ఫిబ్రవరి 2 న వామపక్ష పార్టీల మద్దతుతో యూపీఏ-1ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం ఈ పథకం పేరును మార్చడంతో పాటు కూలీలకున్న అనేక హక్కుల్ని తొలగించే విధంగా వ్యవహరిస్తున్న పద్ధతిని నిరసిస్తూ సోమవారం సుంకిశాల గ్రామంలో నిరసన తెలియజేసిన అనంతరం పథకాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిందని 2006 నుండి నేటి వరకు దేశములో అనేక మంది పేదలకు ఉపయోగపడిందన్నారు గత 19 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ పేదలు జీవనం కొనసాగిస్తున్నారని 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీని దూరం చేయడం కోసం అనేక విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తుందని, ఇందులో భాగంగానే విబి.జి రామ్ జీ 2025 చట్టం అనే పేరుతో కూలీలకు,ఇబ్బందులు కలిగే కలిగించే కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇవ్వాల్సింది ఉండగా 60% నిధులు ఇస్తామని చెప్పి కేంద్రం బడ్జెట్లో కూడా 3 లక్షల కోట్లు పెట్టాల్సింది పోయి 95000 కోట్లే బడ్జెట్ పెట్టడం అంటే ఉపాధి హామీని ఎత్తేయడమేనని అన్నారు.బిజెపి కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ ఒక్కరికి పనిముట్లను ఇవ్వలేదని,ఉపాధిలో ఉన్నటువంటి



నిరుద్యోగ భృతి, మెడికల్ కిట్లు,టెంట్లు, మంచినీళ్లు, సౌకర్యాల్ని తొలగిస్తుందని అన్నారు.మహాత్మా గాంధీ గ్రామ సీమలు అభివృద్ధి అయితేనే దేశం అభివృద్ధి అవుతుందని అన్నారని,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును మార్చడం వలన ఈ గ్రామీణ పేదలందరినీ అనుగదొక్కే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు.సంవత్సరంలో 200 రోజుల పని దినాలుకల్పించాలి,రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 12 న ఉపాధి హామీ రక్షణకై, పాత 29 కార్మిక చట్టాల అమలుకై,4 లేబర్ కోడ్లు,విబిజీ రాంజీ చట్టం రద్దు చేయాలని దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కూలీలందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండే కిష్టయ్య,రైతు సంఘం మండల నాయకులు మంగబాలయ్య,మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, స్థానిక వార్డు సభ్యులు ఈర్లపల్లి నరసింహ,కాటేపల్లి వనజ,నాయకులు ఇతాప నగేష్ కాటేపల్లి వెంకటేశం,పోలేపల్లి స్వామి,మంగ శ్రీను,పోలేపల్లి ఉప్పలయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులపై మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ తో బండి రమేష్ సమీక్ష



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులపై టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ ని ఆయన కార్యాలయంలో కలిశారు. మల్కాజ్గిరి జోన్ పరిధిలోకి వచ్చే ప్రకాష్ నగర్, ఫతేనగర్, బోయిన్పల్లి, హస్మత్ పేట డివిజన్లోని పలు సమస్యలపై గంగావర్ తో రమేష్ చర్చించారు. ఇంచార్జ్ మినిస్టర్ శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో విడుదలైన నాలుగు కోట్ల నిధులను అభివృద్ధి ప్రాతిపదికన కేటాయించాలని సూచించారు. బోయినపల్లి చెరువులో గుర్రపుడెక్క తొలగించి సుందరీకరణ పనులు చేపట్టాలని, ప్రకాష్ నగర్ పరిధిలోని ఎస్సీ, బీసీ కాలనీలో వరద ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రమేష్ సూచించారు .సంచిత్ గారు ఈ మేరకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, దండుగుల యాదగిరి, రమేష్, కే .రమేష్, మల్లికార్జున యాదవ్, షహేన్షా, అరుణ్, పర్వేజ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ మ్యాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన దొంగతనంపై సమగ్ర విచారణ జరపాలి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ సూపర్ మ్యాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన దొంగతనంపై సమగ్ర విచారణ జరిపి, దోషులను వెంటనే శిక్షించాలని జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. మిషనరీ కి సంబంధించి అరెస్ట్ చేసిన కులకర్ణి, పవన్, ప్రాసిక్యూట్ చేయాలి అని వాళ్లతో పాటు దీని వెనకాల ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో ఉన్న పారిశ్రామికవేత్త దానికి సంబంధించిన యాజమాన్యాన్ని వాళ్ల పేర్లు తెలియజేయాలని వాళ్లను కూడా వెంటనే అరెస్ట్ చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. జీడిమెట్ల పారిశ్రమ నుంచి హిమాచల్ ప్రదేశ్ వరకు రాష్ట్రాలు దాటి మిషనరీ ఎలా వెళ్ళింది డీసీ లు ఎవరు ఇచ్చారు. వెంటనే విచారణ చేపట్టాలి అని, కార్మికులకు న్యాయం జరిగేలా ఐ ఆర్ పి నిర్ణయం తీసుకోవాలని, ఈ దొంగతనం వెనకాల పాత యాజమాన్యం మీద అనుమానాలు ఎక్కువగా ఉన్నాయని, కావున వెంటనే సి ఓ సి లో నుంచి తొలగించాలని కార్మికులందరూ కోరుకుంటున్నారు. ఈ ధర్నాలో సీఐటీయూ లక్ష్మణ్, ఐఎఫ్టియు ఉమా మహేష్, ఏఐఎఫ్ టీయు, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, ఐ ఎన్ టి సి నాయకులు గుంజ శ్రీనివాస్, సూపర్ మాక్స్ కంపెనీ జేఏసీ కార్మిక నాయకులు ఐ ఎస్ రావు, ఈశ్వరరావు, లక్ష్మారెడ్డి, సురేష్, రవీందర్, వి.శ్రీనివాస్, సూపర్ మాక్స్ కంపెనీ కార్మిక సోదర,సోదరీమణులు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.



# అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన తెలుగుదేశం నాయకులు



- నాగర్ కర్నూల్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ బి రాములు.

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు ఖండిస్తున్నామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ విలువలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, టీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నాయని విమర్శించారు. గతంలో రాజకీయ విమర్శలు ఎంతో హుందాతనంగా ఉండేవని, ఆంధ్రప్రదేశ్లో జగన్ మోహన్ రెడ్డి తెలంగాణలో కెసిఆర్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత పొలిటికల్ అంటేనే బూతుల పురాణంగా మార్చేశారని మండిపడ్డారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి కనీసం తన వయసుకు కూడా మర్యాద ఇవ్వకుండా అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు ప్రతి ఒక్కరిని తలదించుకునేలా చేశాయని తెలిపారు. ఆంధ్రాలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఏదైనా పొరపాటు ఉంటే చట్టపరంగా న్యాయం కోసం పోరాడాలేకానీ, బూతులు మాట్లాడడం సభ్య సమాజంలో సరైనది కాదన్నారు. అటు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, ఇటు టిఆర్ఎస్ నాయకులు వారు బూతులు మాట్లాడితే నీతి మాటలుగా, ఇతరులు మాట్లాడితే తప్పు చేసినట్లుగా వక్రీకరించడంలో వారికి వారే సాటి అని అన్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఘోర పరాభవం జరిగినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు మాత్రం కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు మాటలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి దిష్టిబొమ్మ దహనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎండి దస్తగిరి, షాకీర్ హుస్సేన్, కాగితాల లక్ష్మయ్య, ఆవుల శ్రీను, హోటల్ బలరాం, మేదరి బాలయ్య, డి బాలరాజు, గిరి, కొత్తగొల్ల శంకర్, అప్పయిపల్లి బాలయ్య, గంధం కృష్ణయ్య, రాజు మేస్త్రి, శివ చారి తదితరులు పాల్గొన్నారు.




# కబ్జా కాకముందే కాపాడండి..

- తహసీల్దార్ బుచ్చయ్యకు యావపూర్ సర్పంచ్ విజ్ఞప్తి..

**క్రైమ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** యావపూర్ గ్రామ కంఠం భూమి,ప్రభుత్వ భూమి కబ్జా కాకముందే కాపాడాలని నవాబుపేట తహసీల్దార్ బుచ్చయ్యకు సోమవారం వినతి పత్రం అందజేసినట్లు సర్పంచ్ శివనీలలక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం యావపూర్ గ్రామకంఠం,ప్రభుత్వ భూమిని కబ్జాకు గురయ్యే అవకాశం ఉన్నందున తహసీల్దార్ బుచ్చయ్య సర్వే చేయించి సరిహద్దులు నిర్ణయించలని కోరునట్లు చెప్పారు.ఈ విషయం పై తహసీల్దార్ బుచ్చయ్య సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ పిర్యాదు చేసిన వారిలో అశోక్,గోపాల్, రవి, కుమార్, మధుకర్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల బీఫామ్ అందజేత



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి, కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థుల కోసం అవసరమైన బి ఫారం లను నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో పట్టణ అధ్యక్షులు జడల మల్లయ్య మరియు పోకల దేవదాస్ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి లక్ష్మీనరసింహ, మారగోని అంజనేయులు, బెల్లి సత్తయ్య,పాటి మాధవరెడ్డి, ఎస్ కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన

- సర్పంచ్ కాటం వెంకన్న

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ కాటం వెంకన్న పనిని ప్రారంభించిన అనంతరం కూలీలతో మాట్లాడి అందరూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేసుకోవాలని మరియు పని వద్ద జాగ్రత్తగా దెబ్బలు తగలకుండా జాగ్రత్తగా పని చేయాలని సూచించారు అనంతరం నర్సరీ సందర్శించి వాతావరణ కాలుష్యం తగ్గే మొక్కలు మరియు నీడనిచ్చే మొక్కలు మరియు గ్రామానికి అవసరమైన పండ్ల మొక్కలు పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు మరియు పంచాయతీ కార్యదర్శి గౌతమ రెడ్డి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ చేకూరి మల్లేష్ , ఏరుపుల ,యాదయ్య,ఏరుపుల మల్లేశ్వరి పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలి

- లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలే
- లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదు
- ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
- పిలుపునిచ్చిన డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చైతన్య రెడ్డి



**బాలానగర్, ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్స్'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సీఐటీయూ తదితర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు మద్దతుగా సోమవారం జిల్లా నాయకులు చైతన్య రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే దేశం మళ్లీ బానిస వ్యవస్థ వైపు నడుస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ చట్టాల ద్వారా యాజమాన్యానికి కార్మికులను ఇష్టానుసారంగా నియమించుకునే, తొలగించే అధికారం లభిస్తుందని, ఫలితంగా శాశ్వత ఉద్యోగాలు తగ్గి కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగాలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో కోట్లాది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేసింది. కొత్త చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల బదులు 12 గంటల వరకు పని చేయించే అవకాశాన్ని కల్పించడం కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అదనపు పని చేసినా సరైన ఓవర్ టైమ్ వేతనం ఉండదని విమర్శించారు. ఇది కార్మికుల కుటుంబ జీవితం, సామాజిక జీవనాన్ని కూడా దెబ్బతీస్తుందని పేర్కొంది. ట్రేడ్ యూనియన్ల హక్కులను హరిస్తూ, సమ్మె చేయాలంటే ముందస్తు అనుమతులు, నోటీసులు తప్పనిసరి చేయడం ద్వారా సంఘటిత పోరాటాలను అణిచివేయాలనే కుట్ర ఈ చట్టాల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించింది. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా పథకాలు బలహీనపడతాయని, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేసే కోట్లాది కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా మిగిలిపోతారని తెలిపింది. లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలేనని, నష్టపోయేది దేశ సంపదను సృష్టించే కార్మిక వర్గమేనని స్పష్టం చేసింది. కార్మికులను హక్కుల్లేని యంత్రాల్లా మార్చడమే ఈ చట్టాల అసలు ఉద్దేశమని విమర్శించారు. ఇది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావించాలని, లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదని ప్రకటిస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మికులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఓలివ్ ఉమెన్స్ వేర్ షాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ పవన్ కుమార్

**ఎల్బీనగర్ ఫిబ్రవరి 2,( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ ప్రజయ్ నివాస్ ఫేస్ 2 వద్ద ఓలివ్ ఉమెన్స్ వేర్ నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్. అనంతరం నిర్వాహకులు స్వాతి మరియు శైలజ లకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వగ్గల సుందర్ నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

పాపమ్మ కాలనీ, పంచమి కాలనీ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జనవరి 02 (క్రైమ్ మిర్రర్) :** ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకెళ్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పాపమ్మ కాలనీ, పంచమి కాలనీలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి సోమవారం పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాపమ్మ కాలనీ, పంచమి కాలనీలలో కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీలోని కొన్ని గల్లీలలో డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండి నిత్యం పొంగుతూ డ్రైనేజీ నీరు రోడ్లపైన ప్రవాహస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు కార్పొరేటర్ కి తెలియచేయగా కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య ఎక్కువగా ఉన్నచోట్లా వెంటనే పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని తెలిపారు. డ్రైనేజీ మ్యాన్ హోల్ లోపల ప్లాస్టిగ్ లేక నిరంతరం పుడుకుపోయి జామ్ అవుతున్న సమస్యను కాలనీ



వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా మ్యాన్ హోల్స్ అన్నింటికీ లోపలవైపు సిమెంట్ ప్లాస్టింగ్ చేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాంచందర్, గణేశన్, రాము, లింగం, రమేష్, మంజుల, లక్ష్మి, అంజలి, కాలనీ వాసులు, జిహెచ్ఎంసి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యుబిడి నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి, మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బౌరంపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి, శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి సోమవారం ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సమృద్ధితో ఉండాలని ప్రార్ధనలు చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు



సమాజంలో ఐక్యత, శాంతి, సాంప్రదాయ విలువలను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పద్మారెడ్డి, ఎం. యాది రెడ్డి, విజయ్ గౌడ్, చింత సురేష్, ఆకుల యాదయ్య, చింత మల్లేష్, భుజంగ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహా యాదవ్, బాల్రాజ్, జి. సత్యనారాయణ, ఎం. జంగారెడ్డి, నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధునోళ్ల సంజీవ రెడ్డి, మైసి గారి శ్రీనివాస్, శివ, గురువ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాబూబాబాద్ రెవెన్యూ సిబ్బందిపై దాడి

నిందుతులపై కఠిన చర్యలు తీసుకోవాలి : బండి శ్రీనివాస్

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాబూబాబాద్ జిల్లా గూడూరు మండల గ్రామ పాలన అధికారి శ్రీ షేక్ అబ్బాస్ తెలంగాణ గ్రామపాలని అధికారుల సంఘం భూపాలపల్లి తహసీల్దార్ కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో గూడూరు మండల గ్రామ పాలన అధికారి శ్రీ షేక్ అబ్బాస్ మరియు రెవెన్యూ సిబ్బంది గ్రామ శివారు సర్వే నెంబరు 407 ప్రభుత్వ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు మొరం పోసి, చదును చేస్తున్నారని వచ్చిన పిర్యాదుపై తహశీల్దారు ఆదేశముల మేరకు వెళ్ళిన గ్రామ పాలన అధికారి శ్రీ షేక్ అబ్బాస్ మరియు రెవెన్యూ సిబ్బందిపై గుర్తు తెలియని వ్యక్తులు బౌతికంగా దాడికి పాల్పడటం జరిగింది. ఇట్టి చర్య రెవెన్యూ ఉద్యోగులమైన మాకు తీవ్ర భయాందోలనలకు గురి చేసింది. తహశీల్దార్ ఆదేశముల మేరకు ప్రభుత్వ స్థలము అన్యాక్రాంతం కాకుండా చూడవలిసిన బాధ్యతలో భాగంగా మోఖాపై వెళ్ళిన గ్రామ పాలన అధికారి శ్రీ షేక్ అబ్బాస్ మరియు రెవెన్యూ సిబ్బందిపై దాడి హేయనీయమైన చర్యగా భావిస్తూ సమస్త రాష్ట్ర రెవెన్యూ సిబ్బంది తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము అని



కావున మహాబూబాబాద్ జిల్లా గూడూరు మండల గ్రామ పాలన అధికారి శ్రీ షేక్ అబ్బాస్ మరియు రెవెన్యూ సిబ్బంది దాడి చేసిన వారిపై తగు విదారణ జరిపి, మళ్ళీ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, మాకు తగిన రక్షణ మరియు న్యాయం చేయగలరని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపాలని అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాస్, అధ్యక్షులు బందెల జితేందర్, ప్రధాన కార్యదర్శి ఇన్గాల కృష్ణమూర్తి, మరియూ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలి

బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో నూతనంగా ఏర్పాటైన ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఎన్నికైన అధ్యక్షులు మహమ్మద్ మతీన్ సిరాజ్, ప్రధాన కార్యదర్శి షేక్ రహెమత్‌తో పాటు కమిటీ సభ్యులు సోమవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కమిటీ ప్రతినిధులను శాలువాతో సత్కరించి నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం, సమాజ అభివృద్ధి కోసం కమిటీ సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ ముజీబ్, మహమ్మద్ రఫీఖ్, మహమ్మద్ సమీర్, మహమ్మద్ షాబాజ్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ గాస్, మహమ్మద్ సోఫీ, మహమ్మద్ అనీస్ తదితరులు పాల్గొన్నారు.ద

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్

సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



**బాలానగర్, ఫిబ్రవరి 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి లో సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 2026-27 పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్, ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక బడ్జెట్ అని సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. బడ్జెట్ ని నిరసిస్తూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్నం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కార్మికుల ప్రస్తావన లేకుండా వారిని బానిసలుగా చేసే 4లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికులను మోసం చేసి, యాజమాన్యం లకు అనుకూలమైన చట్టాలు తెస్తూ కార్మికుల బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవాలంబిస్తూ బడ్జెట్ లలో కార్పొరేట్ లకు రాయితీ ఇస్తూ కార్మికుల సంక్షేమం కోసం ప్రస్తావన లేకుండా చేస్తున్నది. రైతన్న లకు పండించిన పంటకు గిట్టుబాటు ధర(ఏం స్ పి) ఇవ్వకుండా రైతులను బడ్జెట్ లో మోసం చేసింది. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12సం. లు అవుతున్న విభజన హామీ లు అయినా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ గురుంచే బడ్జెట్ లో ప్రస్తావనే లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం వివక్షపూరిత బడ్జెట్లను కేటాయిస్తుందని అన్నారు. అంతేకాకుండా రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విస్తరణ, రైల్వే ప్రాజెక్టులు సాగునీటి ప్రాజెక్టులు బడ్జెట్లో ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నుండి 8 మంది ఎంపీలుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఇంత అన్యాయం జరుగుతున్నా వారి స్పందన లేకుండా పోయింది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రాములు సుధాకర్, శంకర్, నీలమ్మ, లక్ష్మణ్, టిల్లు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యల పరిష్కారమే ధ్యేయం

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్‌లోని ఉద్దంగడ్డ, పల్లె చెరువు బస్తీలలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. బస్తీలలో నెలకొన్న ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్‌లను పునరుద్ధరించడం, నిరంతరం తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించారు. కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం, నిరంతరం వెలిగేలా వీధి దీపాల ఏర్పాటు, బస్తీలలోని శ్మశానవాటికలో అవసరమైన కనీస సౌకర్యాల కల్పనపై ఆయన దృష్టిసారించారు. బస్తీలలో గుర్తించిన సమస్యలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనుల నాణ్యతలో రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డి వై ఈఈ. దివ్య జ్యోతి, టి పి ఓ విశాల్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్, టి.ప్రేమ్‌గౌడ్, టి.సంతోష్‌గౌడ్, బస్తీ వాసులు యాదయ్య, అర్జున్, హరిచరణ్, కిషోర్, ప్రభాకర్, శేఖర్, రాంబాబు, బాబన్న, అశోక్, సిద్ధం జగదీష్, సహదేవ్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, బి.శ్రీనివాస్, కల్లెం లక్ష్మారెడ్డి, అనిల్, జగదీష్, రాము, శేఖర్, నాని, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీ.సీ.వై పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యులుగా మేకల రాములు యాదవ్ ఎన్నిక



**ఎల్ బినగర్ ఫిబ్రవరి 2. క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర భారత చైతన్య యువజన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన మేకల రాములు యాదవ్, ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ బీ.సీ.వై పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు, నాపై నమ్మకంతో పార్టీ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో బీ.సీ.వై పార్టీ నిర్దయించిన ప్రతి పిలుపును విజయవంతం చేస్తానని. గ్రామీణ ప్రాంతాల్లోని బీ.సీ కుల వృత్తులను, బీ.సీ సంఘాలను, బీ.సీ యువజన సంఘాలను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని అన్నారు.

## ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ సురేందర్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతి సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్కిల్ ఉపకమిషనర్ సురేందర్‌రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్19లో సోమవారం వివిధ విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మాములు విషయాలు కాకుండా చాలాకాలం నుంచి పరిష్కరించబడని, పరిష్కరించదగిన విషయాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులు అందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు అందరు పాల్గొంటారని సంబంధిత శాఖలకు అప్పటికప్పుడు పంపించి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్, డి వై ఈఈ. యాదయ్య, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## బీఫారం అందుకున్న గట్టు మొగలయ్య



**చౌటుప్పల్.ఫిబ్రవరి 02. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి పరిధిలోని 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గట్టు మొగలయ్య ముదిరాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున నామినేషన్లు దాఖలు చేసి సోమవారం పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా బి ఫారం అందుకొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి గట్టు గట్టు మొగలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ...ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్న అభ్యర్థులతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో బలమైన పోటీకి టీఆర్పీ సిద్ధమైందని అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పార్టీ ముందుకు సాగనుందని చౌటుప్పల్ మున్సిపాలిటీలో మార్పు కోరుకునే ప్రజల ఆశలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఈ ఎన్నికల్లో బలమైన పాత్ర పోషించబోతోందని తెలిపారు.వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. వార్డు ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున పోటీ చేస్తున్న తనను వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నరసయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు తిరుమణి నాగరాజు గౌడ్, జెట్ట కృష్ణ , వేణు కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

## మొగుదాల నరసింహ గౌడ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మొగుదాల నరసింహ గౌడ్ అకస్మికంగా మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్లు బల్గూరి శివ, పందుల యాదగిరి గౌడ్,కాంగ్రెస్ నాయకులు మారగొని శంకర్ గౌడ్, బద్దుల మురళి యాదవ్,కామిశెట్టి ప్రవీణ్, కొండ్రెడ్డి యాదయ్య, బాకారం గణేష్, గవ్వల నరసింహ, గార్లపాటి వెంకటేష్, గొల్లూరి బిక్షమయ్య, కామిశెట్టి దేవేందర్, పెద్దగొని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక శాస్త్రం ప్రతిభా పాటవ పరీక్షలో సత్తాచాటిన మైలార్‌దేవ్‌పల్లి జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని నవ్య.

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పరీక్షను నిర్వహించారు. నక్క బాలమ్మ, నక్క వెంకటేష్‌యాదవ్ జెడ్‌పిహెచ్ఎస్ సాహెబ్‌నగర్ స్కూల్‌లో జరిగిన పోటీ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగాపాల్గొని తమ ప్రతిభను నిరూపించుకున్నారు. రాజేంద్రనగర్ మండల మైలార్‌దేవ్‌పల్లి జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి ఎం.నవ్య ప్రతిభచాటి 90 మార్కులతో ఇంగ్లీష్ మీడియంలో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహకులు విద్యార్థినిని అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఈ.మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.జంగయ్య, కోశాధికారి జి.పరమేష్, ఏఎంవో జయచంద్రారెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు నక్క శ్రీనివాస్‌యాదవ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అందరు కలిసికట్టుగా పని చేయాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన చౌదర్‌గూడ గ్రామ ఉపసర్పంచ్ సంతపురి ప్రేమ్‌రాజ్

**గండిపేట(క్రైం మిర్రర్):** గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. చౌదర్‌గూడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విజయం సాధించి ఉప సర్పంచ్‌గా ఎన్నికైన సంతపురి ప్రేమ్‌రాజ్ తన అనుచరులతో కలిసి సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్‌యాదవ్, శంషాబాద్ మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చౌదర్‌గూడ గ్రామ వార్డు సభ్యులు మామిళ్ల సవిత, మల్లేష్‌యాదవ్, మల్చలం మంజుల, జంగారావు, మాజీ వార్డు సభ్యులు మునగల సంజీవ్, పల్లె విజయ్‌కుమార్, మామిళ్ల మురళీ, మునగాల ముఖేష్, భరత్, శరత్, సాయి, యాదయ్య, సత్తయ్య తదితరులు పార్టీలో చేరారు. అలాగే ఈ కార్యక్రమంలో చౌదర్‌గూడ సర్పంచ్ లక్ష్మిలింగం, మాజీ ఎంపీటీసీలు తోంట అశోక్, చందనవెల్లి శివాజీ, శ్రీనివాస్, వార్డు సభ్యులు నవీన్, గణేష్, విలేజ్ ప్రెసిడెంట్ దేవేందర్, పార్టీ సీనియర్ నాయకులు విశ్వనాథ్, చౌట శేఖర్‌యాదవ్, అశోక్, శేఖర్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

